- ప్రాథమిక నష్ట అంచనా వ్యయం రూ.5,438 కోట్లు
- భారీ వర్షాలతో 16 మంది ప్రాణాలు కోల్పోయారు..
- మంత్రులు, అధికారులు బాగా పని చేశారు..
- ప్రతిపక్ష నేత మౌన ముద్ర ఎందుకు...?
- దోచుకున్న సొమ్ములో రూ.వెయ్యి.. రూ.2 వేల కోట్లో బాధితులకు సహాయం చేయండి
- మాకు రాజకీయ ప్రయోజనాలు ముఖ్యం కాదు...
- వ్యాపార, స్వచ్ఛంద సంస్థలు బాధితులను ఆదుకోవాలి..
- ఖమ్మంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఖమ్మంలో పలు కాలనీల్లో పర్యటించి బాధితులకు ఓదార్పు

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

ఖమ్మం

మంగళవారం 03 సెప్టెంబర్ 2024





# అండగా నిలిచేందుకే వచ్చా

**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 2, ప్రజా జ్యోతి:**

అకాల వర్షాలు, వరదలతో నష్టపోయిన వారికి అండగా నిలిచేందుకే వచ్చానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించేందుకు ముఖ్యమంత్రి సోమవారం ఉదయం హైదరాబాద్ నుంచి బయలుదేరి తొలుత సూర్యాపేట జిల్లాకు చేరుకున్నారు. వరద నష్టాలపై మోతెలో సమీక్షించారు. అనంతరం ఖమ్మం జిల్లాకు చేరుకున్నారు. నాయకన్ గూడెం వద్ద పాలేరు కాలువ పొంగి రహదారి తెగిపోవడంతో దానిని పరిశీలించారు. అనంతరం పాలేరు ఎడమ కాలువ గండి పడడంతో దానిని పరిశీలించారు. అక్కడి నుంచి ఖమ్మం చేరుకున్నారు. మున్నేరు వరదతో మునిగి తీవ్రంగా నష్టపోయిన పోలేపల్లి, పెద్ద తండా, బొక్కలగడ్డ కాలనీలను పరిశీలించారు. దెబ్బతిన్న ఇళ్లలోకి వెళ్లి పరిశీలించారు. బాధితులతో మాట్లాడి వారిని ఓదార్చారు. అనంతరం ఖమ్మం కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించారు... భారీ వర్షాలతో ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాలకు తీవ్ర నష్టం వాటిల్లిందని, 16 మంది ప్రాణాలు కోల్పోయారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని, రహదారులు, కాలువలు, చెరువులకు గండ్లు పడడంతో పాటు విద్యుత్ సబ్‌స్టేషన్లు, విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయని... ప్రాథమికంగా

- మిగతా 5లో



# ఎర్రుపాలెం మండలంలో వరద బీభత్సం



మూడు రోజులుగా పడుతున్న వర్షాల వల్ల మండలంలో వాగులు, కట్లేరు పొంగిపొర్లి పంట నష్టం చా లా పెద్దదై ఉంది. వరదల వల్ల సాగు భూములు నీటమునిగిపోవడం, వరదల వల్ల ముఖ్యంగా వరి, పత్తి, మిర్చి వంటి పంటలు తీవ్రమైన నష్టాన్ని ఎదుర్కొంటాయి. పంటలు పాడుకుపోవడంతో రైతులకు ఆర్థిక నష్టం, ఉత్పత్తి లోటు, అకాల వర్షాలు, వరదలు రైతుల జీవితాలను మృత్యుగుండంలోకి నెట్టేస్తాయి. సారవంతమైన భూములు నీట ముని గిపోవడం, పంటలు పూర్తిగా నాశనమవడం, ఆర్థిక ఇబ్బందులు, అప్పుల భారాలు, ఆత్మహత్యలు వంటి తీవ్ర పరిణామాలు రైతులను వేధి స్తున్నాయి. వరదల కారణంగా సాగు భూములు నీటమునిగిపో వడం తో పంటలు పూర్తిగా పాడవుతాయి. వరి, పత్తి, మిర్చి వంటి ముఖ్యమైన పంటలు నష్టపోవడంతో రైతులు తాము పెట్టిన పెట్టుబడిని కూడా తిరిగి పొందలేరు. పంట నష్టం వల్ల ఆర్థిక పరిస్థితి తీవ్రంగా దెబ్బతింటుంది. రైతులు పంట సాగు కోసం బ్యాంకులు లేదా దళారీల నుంచి అప్పులు తీసుకుంటారు. పంటలు పాడుకావడంతో అప్పులు తీర్చలేక తీవ్ర ఇబ్బం దులకు గురవుతారు. అప్పుల భారంతో మనోభారాన్ని తట్టుకోలేక కొంతమంది రైతులు ఆత్మహత్యలు కూడా చేసుకుంటున్నారు.

# తండ్రి, కూతురు మృతదేహాలకు ఘన నివాళులర్పిచ్చిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్.

**బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే 50 వేల నగదు సాయం.**

కారేపల్లి, సెప్టెంబర్ 2, ప్రజా జ్యోతి :సింగరేణి మండలం గంగారం తండాకు చెందిన యువ వ్యవసాయ శాస్త్రవేత్త నూనావత్ అశ్విని, తండ్రి నూనావత్ మోతిలాల్ లు మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెం వద్ద ఆదివారం ఉదయం ఆకేరు వాగులో గల్లంతయ్యారు. మధ్యాహ్నం వరకు అశ్విని మృతదేహం లభ్యం కాగా, సోమవారం ఉదయం మోతిలాల్ మృతదేహం లభ్యమైంది. ఇద్దరి భౌతికకాయాలను గంగారం తండాకు సోమవారం తరలించారు. విషయం తెలిసిన వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ సోమవారం గంగారం చేరుకొని, ఆ ఇరువురి భౌతిక కాయాలను సందర్శించి, పూలతో ఘనంగా నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుల కుటుంబ సభ్యులకు 50వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మారుమూల గిరిజన గ్రామంలో పుట్టి పెరిగిన అశ్విని, దేశస్థాయిలో శాస్త్రవేత్తగా ప్రథమ స్థానం సాధించి, తల్లిదండ్రులకు ,గ్రామానికి ,మండలానికి మంచి పేరు తీసుకు వచ్చిందని కొనియాడారు. అలాంటి యువ సైంటిస్ట్ ప్రమాదవశాత్తు మరణించడం దురదృష్టకరమని, భారతదేశం ఒక అత్యున్నత యువ సైంటిస్ట్ ను కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, పగడాల మంజుల, తలారి చంద్రప్రకాష్ ,బానోత్ రామ్మూర్తి, దుగ్గినేని శ్రీనివాసరావు,బాణోత్ దేవలా నాయక్ ,మేదరిటోని, పెద్దబోయిన ఉమా శంకర్,గుగులోత్ భీముడు, హీరాలాల్, గుగులోత్ శ్రీను నాయక్,కడియాల సుధాకర్, ధారావత్ వినోద్ నాయక్, మేదరి రాజా,పర్స శనత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# కారేపల్లి లో ఘనంగా వైయస్ఆర్ వర్ధంతి.

కారేపల్లి, సెప్టెంబర్ 2, ప్రజా జ్యోతి:సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో సోమవారం స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని సినిమా హాల్ సెంటర్ లోని వైయస్సార్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం అనుక్షణం పరితపించిన వ్యక్తి రాజశేఖర్ రెడ్డి అని, పేదవాడి ముఖంపై చిరునవ్వులు వెలిగించడానికి నిరంతరం శ్రమించిన కార్మికుడు వైయస్ అని కొనియాడారు. ప్రజల గుండెల్లో చెరిగిపోని శాశ్వత సంతకం వై ఎస్ అని, ఆరోగ్యశ్రీ ద్వారా వేలాది మందికి ఉచితంగా వైద్యం అందించిన మహానుభావుడు అని కీర్తించారు. ఈ కార్యక్రమంలో టి పి సి సి మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, అడ్డగోడ ఐలయ్య ,బానోత్ హీరాలాల్, సురేందర్ మనియార్ , కడియాల సుధాకర్ ,మేదరిటోని, గుగులోత్ భీముడు, దేవలా నాయక్, పెద్ద బోయిన ఉమా శంకర్, మల్లెల నాగేశ్వరరావు, ఎండి.యాకూబ్ అలీ, ఎండీ హనీఫ్, గమిడ నరసింహారావు, గోపాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధికి చిరునామా వైయస్సార్.

**అభివృద్ధి ప్రదాతకు నివాళులర్పించిన... ఎమ్మెల్యే మట్టా.**

సత్తుపల్లి సెప్టెంబర్2 ప్రజా జ్యోతి.: అభివృద్ధి ప్రదాత, మాజీ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 15 వ వర్ధంతి వేడుకలను సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన రాజకీయాల్లోకి 1978 రంగ ప్రవేశం చేశారని, ఇప్పటికే 6సార్లు ఎమ్మెల్యేగా, 2సార్లు పార్లమెంట్ సభ్యులు గెలుపొంది, 2003వ సంవత్సరంలో మండు వేసవిని సైతం లెక్కచేయకుండా 1460 కిలోమీటర్లు పాదయాత్ర చేసి, ప్రజాధరణ పొంది, ఉమ్మడి రాష్ట్రాల ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్నారని, ఆయన ముఖ్యమంత్రి బాధ్యతగా చేపట్టిన తర్వాత పాలను సర్వతో ముఖాభివృద్ధి, తరతమ భేదాలు లేకుండా అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించేవాడని, ప్రతి పేదవాడి గుండెల్లో ఆయన చెరగని ముద్ర వేసుకున్నారని, పేదల కోసం ఆరోగ్యశ్రీ ,108 పథకాలు నేటి వరకు విశిష్ట ఆదరణతో నడుస్తున్నాయని, నిరుపేదలకు మెరుగైన వైద్యం అందాలని ఉద్దేశంతోటి, ప్రమాద బారిన పడినవారు ప్రాణాలు



కోల్పోకూడదు అనే ఉద్దేశం తోటి, ఈ పథకాల ద్వారా కొన్ని లక్షలమంది ప్రాణాలను కాపాడుకున్నారని, 2009 రచ్చబండ కార్యక్రమంలో భాగంగా చిత్తూరు జిల్లా నల్లమల్ల అడవులలో సెప్టెంబర్ 2వ తారీఖున హెలికాప్టర్ ప్రమాదానికి గురై మృతి చెందాడని, విషయం తెలుసుకున్న ఉమ్మడి రాష్ట్ర ప్రజలు కన్నీరు పెట్టకుండా ఉండలేకపోయారంటే, ఆయన చేసిన సేవలు చిరస్మరణీయంగా మిగిలిపోయాయని అన్నారు. అదేవిధంగా మండలంలో ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు వారు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, గాదె చెన్నారావు, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, మానుకోట ప్రసాద్, మట్టా చెన్నారావు, రఫీ, మందపాటి ముత్తారెడ్డి, విరివాడ నాగభూషణం, గ్రాండ్ మౌలాలి, శివ వేణు, దొడ్డ శ్రీనివాసరావు, ఇమ్మినేని ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వార్డెన్ లేక వసతి గృహంలో విద్యార్థుల తిప్పలు.




**హాస్టల్ వార్డెన్ పై చర్యలేవీ? ...!?**

**ఉన్నత అధికారుల చర్యలు చెప్పట్టారా.**

ఖమ్మం. సెప్టెంబర్ 2.ప్రజాజ్యోతి.: నేను సీనియర్ వార్డెన్ను. డ్యూటీకి రాను. నా ఇష్టమైతే వస్తా, లేకపోతే లేదు. నన్ను అడిగేది ఎవరు???... అనే రీతిలో ఉంది. ఖమ్మం గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న పోస్ట్ మెట్రిక్ బాలుర వసతి గృహం 'బి' లో పనిచేస్తున్న హాస్టల్ వార్డెన్ తీరిది. నెల నెల ప్రభుత్వ జీతం అదే వస్తుంది. నాకేంటి దర్జాగా ఉన్నట్లుగా... ఉంది ఆమె తీరు.ఖమ్మం జిల్లా గిరిజన పోస్ట్ మెట్రిక్ బాలురు వసతి గృహం బి లో పనిచేస్తున్న వార్డెన్ విధులకు డుమ్మా కొట్టిన విషయం తెలిసిన గాని, ఉన్నత అధికారులు, డివిజన్ అధికారులు వార్డెన్ను కాపాడుతున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. రెండు రోజుల నుంచి విధులకు డుమ్మా కొట్టిన విషయం ఉన్నత అధికారులు తెలిసిన గాని, వార్డెన్ ను కాపాడ్డానికి శతవిధాల ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తుంది. ఇకనైనా జిల్లా కలెక్టర్ దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

# సెయింట్ జేమ్స్ చర్చిని ప్రారంభించిన ఎమ్మెల్యే...మట్టా.



సత్తుపల్లి సెప్టెంబర్2 ప్రజా జ్యోతి.:పట్టణంలోని సి .ఎస్. ఐ రోడ్లో ఇటీవల నూతనంగా నిర్మించిన సెయింట్ జేమ్స్ చర్చిని సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. క్రైస్తవ సోదరులు ఎమ్మెల్యే ను ఘన స్వాగతం తో ఆహ్వానించారు. అనంతరం వారి జరిపిన ప్రార్థన, ప్రేమ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రైస్తవులు అందరూ కలిసి నూతన చర్చిని ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని, ఏసుక్రీస్తు బోధనలను ప్రపంచంలో కోట్లమంది అనుసరిస్తున్నారని, ప్రతి ఒక్కరు క్రీస్తును అనుసరించి నడుచుకోవాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ బిషప్ తండ్రి డాక్టర్ కే. పద్మారావు, వారి సతీమణి విజయ పద్మారావు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సందీప్ గౌడ్, కమల్ పాష ,వేమురత్నాకర్, డాక్టర్ కిరణ్, విక్టర్ పాల్ , పోతురాజు సతీష్ కుమార్, చర్చి ఫాదర్ లు, క్రైస్తవులు పాల్గొన్నారు.



## ఘనంగా వైఎస్ వర్ధంతి వేడుకలు.



సత్తుపల్లి సెప్టెంబర్2 ప్రజా జ్యోతి.:మండల పరిధిలో గంగారం గ్రామ పంచాయతీలో గల ప్రకాష్ నగర్ లో దివంగత మాజీ ముఖ్య మంత్రి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలను వేసి ఘన నివాళులర్పించారు. అదేవిధంగా శ్రీరామ వెంకటేశ్వరరావు, ప్రైవేట్ ఎలక్ట్రీషన్ ఆధ్వర్యంలో ఘన నివాళి అర్పించారు. అనంతరం రాజశేఖర్ రెడ్డి చేసిన పనులు గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో, కోలగట్ల చెన్నారావు,కావేట అప్పారావు, చిమట వెంకటేశ్వరరావు, కోటమర్తి రమేష్, నడ్డి రాంబాబు, కాలసాని నాగేశ్వరరావు, సూరిశెట్టి శీను, పాకనాటి జగదీష్, ఎలబాక సాయి, చిన్ని వెంకటేశ్వరరావు, కోట మట్టి జవహర్లాల్, పాకనాటి రాములు, బందారు జగదీష్ సూరిశెట్టి నాగు, జల్లిపల్లి వాసు , కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలి



-సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు.

బోనకల్, సెప్టెంబరు 02, ప్రజాజ్యోతి:గత రెండు రోజులుగా పెను తుఫానుతో మండలంలోని పలు గ్రామాలు అతలాకుతలమై పారిశుద్ధ్యం లోపంతో తాడవిస్తున్నాయని సిపిఐ మండల కార్యదర్శి ఆనందరావు అన్నారు. మండలంలోని ముష్టికుంట్ల, బోనకల్, గోవిందాపురం(ఎల్) గ్రామాల్లో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు ఆకెన పవన్, జక్కుల రామారావులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ.. గ్రామాల్లో నాళాలు, సైడ్డ్రైన్లు ఆక్రమించడంతోనే వరద నీళ్లు ఇళ్లను ముంచేత్తున్నాయన్నారు. తక్షణమే గ్రామాల్లోని బావులు, నీటిపంపులలో క్లోరినేషన్ చేయాలని, దోమలు ఉధృతి పెరగకుండా ఫాంగింగ్ చేయించాలని సంబంధిత మండల అధికారులను కోరారు. ప్రహరీ నిర్మాణాలు చేపట్టేటప్పుడు ఖచ్చితంగా గ్రామపంచాయతీ అనుమతులు ఉండేలా మండల ప్రజా పరిషత్ చర్యలు అధికారులు తీసుకోవాలని కోరారు. గోవిందాపురం(ఎల్)లో షేక్ సైదాబీ, షేక్ గౌర్పి, షేక్ ఖైర్ సాహెబ్, సాదాం లలితమ్మ, బోనకల్లో ప్రసాద్ ఇళ్లు వర్షాలకు కులిపోయాయని, ముష్టికుంట్లలో బిసి కాలనీలో వాటర్ ట్యాంక్ వీధిలో నాళాలు లేకపోవడంతో పదుల సంఖ్యలో ఇళ్లు మునిగి గోడలు దెబ్బతిన్నాయన్నారు. మండలంలో వర్షాలకు మట్టి ఇళ్లు, పునాదులు లేని ఇళ్లు ప్రమాదకరంగా మారాయని, తక్షణమే ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పై సమస్యలపై మండల ప్రజాపరిషత్ అధికారి వివిఎస్ శాస్త్రితో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముష్టికుంట్ల గ్రామ కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, సిపిఐ నాయకులు యర్రబోయిన నాగేశ్వరరావు, షేక్ హుస్సేన్బీ, ఎస్కె సత్తార్, కొంగర భాస్కరరావు, షేక్ నాగుల్మీరా, షేక్ సైదా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు





ముఖ్యఅతిథిగా లక్కినేని రమేష్

కల్లూరు సెప్టెంబర్ 02(ప్రజా జ్యోతి): పట్టణంలోని ప్రధాన రహదారి నాగార్జున గ్రామీణ బ్యాంక్ దగ్గర ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం,సినీ హీరో కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక యువత సముల్లా,జుబేద్ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులు లక్కినేని రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని భారీ కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పవన్ కళ్యాణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా కార్యక్రమానికి వచ్చిన లక్కినేని రమేష్ కు యువత శాలువాతో ఘన సన్మానం చేశారు.ఈ సందర్భంగా లక్కినేని రమేష్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని,ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన యువకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఐ ఎం ఆర్ షాప్ యజమాని ఇమ్రాన్,మాజీ ఎంపీటీసీ కొండూరు కిరణ్ కుమార్,మాజీ వార్డు సభ్యులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు,ఆఫ్రోజ్ పవన్ కళ్యాణ్ అభిమానులు వినోద్,ఇస్మాయిల్, పండు,మస్తాన్,సాయి, మద్దెబోయిన నాగరాజు, సమ్మద్,మల్లేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇటుకరాళ్ల చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి



కల్లూరు సెప్టెంబర్ 02(ప్రజా జ్యోతి): గత నాలుగైదు రోజుల నుండి విపరీతమైన భారీ వర్షాల కారణంగా మండలంలోని పుల్లయ్య బంజర రోడ్డు లో గల ఇటుకరాళ్ల చెరువు వరద ఉధృతికి ఆదివారం గండి పడింది.విషయం తెలుసుకున్న సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్ట రాగమయి,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా దయానంద్ సోమవారం అధికారులతో కలిసి స్వయంగా పరిశీలించారు.ఇటుకరాళ్ళ చెరువుకు గండి పడి పంట పొలాలు జలమయ్యాయని స్థానికులు వివరాలు ప్రకారం తక్షణమే స్పందించి ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి మరమ్మత్తులు చేయించడం జరిగింది.పనుల పనితీరును సోమవారం అధికారులతో కలిసి పరామర్శించడం జరిగింది.గండి పడ్డ ప్రదేశాన్ని సందర్శించి అధికారులతో పాటు 24 గంటలు శ్రమించిన మండల నాయకులను అభినందించారు.చెరువు లోతట్టు ప్రాంత రైతులతో ఎమ్మెల్యే మాటాడారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ భాగం నీరజ దేవి, బాగా ప్రభాకర్ చౌదరి,ఆళ్లకుంట నరసింహారావు,దామాల సురేష్,ఆర్డీవో రాజేంద్ర గౌడ్ ఇరిగేషన్ ఈ ఈ లక్ష్మీనారాయణ,డి ఈ రత్నాకర్,ఎమ్మార్వో సాంబశివుడు,ఎస్సై షాకీర్, ఈవో నాగేశ్వరరావు,సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు,మండల,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వర్షానికి నష్టపోయిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి.

కారేపల్లి, సెప్టెంబర్ 2, ప్రజా జ్యోతి:గత మూడు రోజులుగా భారీ వర్షాల కారణంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు సింగరేణి మండలం లో కూడా ప్రాణ నష్టం, పంట నష్టం, ఆస్తి నష్టం వాటిలింది, తక్షణమే ప్రభుత్వం సర్వేలు జరిపి నష్టపోయిన వారిని ఆదుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు ప్రభుత్వానికి కోరారు. సోమవారం ఆయన సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో మాట్లాడుతూ మండల పరిధిలోని గంగారం తండాకు చెందిన యువ శాస్త్రవేత్త నునావత్ అశ్విని, తండ్రి మోతిలాల్ ఆకేరునది వరద ఉధృతికి కొట్టుకపోయి మృతి చెందారు. వారి కుటుంబానికి ప్రభుత్వం ఎక్స్గ్రేషియా ప్రకటించి అన్ని విధాల ఆదుకోవాలని మండల వ్యాప్తంగా రైతులు సాగు చేస్తున్న పత్తి, మిర్చి, వరి ఇతర పంటలు దెబ్బతిన్నాయని వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపోయిన ప్రతి రైతుకి పంట నష్ట పరిహారం నివ్వాలని అన్నారు. ప్రజలు నివాసముండే ఇండ్లు దెబ్బతిన్నాయని వారి కి తక్షణమే పక్కా ఇండ్లు మంజూరు చేయాలని ఆయన కోరారు. దెబ్బతిన్న రోడ్లను విద్యుత్తు లైన్లను మరమ్మతులు చేపట్టాలని వర్షాల కారణంగా విష జ్వరాలు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని పారిశుద్ధ్య పనులు చేపట్టడంతో పాటు గ్రామాలలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల జూనియర్ కళాశాల ప్రతి వర్షాకాలం వరద మట్టికి గురవుతుందని, పక్కన ఉన్న చెరువు కాలవను కరకట్ట నిర్మించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కే. నరేంద్ర, మండల నాయకులు వజ్జా రామారావు, రేగల్లా మంగయ్య, తలారి దేవప్రకాష్, దాసరి మల్లయ్య, కొండబోయిన ఉమాపతి, బానోత్ బన్సీలాల్, యనమనగల రవి , భూక్య లక్ష్మణ్ ,పండగ కొండయ్య, కరపటి సీతారాములు, పాపినేని నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.



# ఎర్రుపాలెం మండలంలో వరద బీభత్సం









**మీనవోలు కట్లేరు పొంగి పంట పొలాల్లో సముద్రాన్ని తలపించింది**

**వాగులు పొంగి పొర్లి గ్రామాలో చేరాయి**

ఎర్రుపాలెం, సెప్టెంబర్ 2, ప్రజాజ్యోతి : మూడు రోజులుగా పడుతున్న వర్షాల వల్ల మండలంలో వాగులు, కట్లేరు పొంగిపొర్లి పంట నష్టం చాలా పెద్దదై ఉంది. వరదల వల్ల సాగు భూములు నీటమునిగిపోవడం, వరదల వల్ల ముఖ్యంగా వరి, పత్తి, మిర్చి వంటి పంటలు తీవ్రమైన నష్టాన్ని ఎదుర్కొంటాయి. పంటలు పాడుకుపోవడంతో రైతులకు ఆర్థిక నష్టం, ఉత్పత్తి లోటు, అకాల వర్షాలు, వరదలు రైతుల జీవితాలను మృత్యుగుండంలోకి నెట్టేస్తాయి. సారవంతమైన భూములు నీట మునిగిపోవడం, పంటలు పూర్తిగా నాశనమవడం, ఆర్థిక ఇబ్బందులు, అప్పుల భారాలు, ఆత్మహత్యలు వంటి తీవ్ర పరిణామాలు రైతులను వేధిస్తున్నాయి. వరదల కారణంగా సాగు భూములు నీటమునిగిపో వడం తో పంటలు పూర్తిగా పాడవుతాయి. వరి, పత్తి, మిర్చి వంటి ముఖ్యమైన పంటలు నష్టపోవడంతో రైతులు తాము పెట్టిన పెట్టుబడిని కూడా తిరిగి పొందలేరు. పంట నష్టం వల్ల ఆర్థిక పరిస్థితి తీవ్రంగా దెబ్బతింటుంది. రైతులు పంట సాగు కోసం బ్యాంకులు లేదా దళారీల నుంచి అప్పులు తీసుకుంటారు. పంటలు పాడుకావడంతో అప్పులు తీర్చలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతారు. అప్పుల భారంతో మనోభారాన్ని తట్టుకోలేక కొంతమంది రైతులు ఆత్మహత్యలు కూడా చేసుకుంటున్నారు. పంటలు పాడుకావడంతో రైతులు సంపాదన లేక ఆకలితో అలమటిస్తారు. వ్యవసాయం పై ఆధారపడిన వారి కుటుంబాలు కూడా ఆర్థిక ఇబ్బందులు, ఆహార కొరతతో బాధపడతాయి. వరదల కారణంగా భూమి నాణ్యత తగ్గిపోతుంది. నీరు ఎక్కువ కాలం నిలిచిపోవడం వల్ల మట్టి ఉత్పత్తి శక్తి తగ్గిపోతుంది. ఇలాంటి భూముల్లో పున:పంటల సాగు కష్టతరం అవుతుంది. వరద నీటిలో ఉన్న మలినాలు, రసాయనాలు మానవ జీవనానికి ముప్పును కలిగిస్తాయి. దోమలు, కలుషిత నీటి వల్ల వచ్చే వ్యాధులు అధికంగా వేధిస్తాయి. వరదల సమయంలో ప్రభుత్వం తరపున త్వరితగతిన సహాయం అందించడం ముఖ్యం. పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలి. ప్రభుత్వం పంట బీమా సదుపాయాలను మరింత బలోపేతం చేయాలి. ప్రభుత్వం రైతులకు అవగాహన కల్పించాలి. వరదల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భవిష్యత్‌లో నివారణ చర్యలు తీసుకోవాలి. వరదల అంచనా విధానం, ఉపశమన చర్యల కోసం ఆధునిక సాంకేతికతను ఉపయోగించడం వల్ల నష్టాన్ని తగ్గించవచ్చు. వరదలు రైతులకు చాలా కష్టాలు తెస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం, సమాజం, వ్యవసాయ నిపుణులు కలిసి రైతులకు సహాయంగా నిలబడాల్సిన బాధ్యత ఉంది. వరదల బీభత్సాన్ని తగ్గించి రైతులు పంటలు సాగు చేసుకునే విధంగా పునరావాస కార్యక్రమాలు చేపట్టడం అవసరం.

# ఖమ్మం బైపాస్ మార్గంలో బ్రిడ్జి మరమ్మతులు పరిశీలించిన ఎంపీ రఘురాం రెడ్డి





ఖమ్మం, సెప్టెంబర్ 2, ప్రజా జ్యోతి: ఇటీవలి వరదలతో దెబ్బతిన్న నగరంలోని బైపాస్ రోడ్డు బ్రిడ్జి మరమ్మతు పనులను ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురా%శీ% రెడ్డి సోమవారం పరిశీలించారు. ఖమ్మం రూరల్ మండలంలోని నాయుడు పేట, జలగం నగర్, పెద్దతండా, రాజీవ్ గృహకల్ప, కరుణ గిరి, తీర్థాల తదితర వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి ప్రజలకు బాసట గా నిలిచి వస్తుండగా బ్రిడ్జిపై ఆగారు. ఇక్కడ మరమ్మతులు జరుగుతుండడాన్ని చూసి తన వాహనం ఆపి అక్కడికి వెళ్లి పరిశీలించారు. నాణ్యతగా పనులు జరగాలని.. వాహనాల రాకపోకలకు అంతరాయం జరగకుండా చూడాలని సూచించారు. సంబంధిత అధికారులతో స్వయంగా ఫోన్ లో మాట్లాడి తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రామ సహాయ%శీ% రఘురాం రెడ్డి వెంట కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, చావా శివ రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# విద్యుత్ అంతరాయం లేకుండా యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలి





ఖమ్మం టౌన్, సెప్టెంబర్ 2, ప్రజా జ్యోతి:గత రెండు రోజులుగా రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పలు చోట్ల స్తంబాలు విరిగి పడడం, నియంత్రికలు నీటిలో మునిగిపోవడం, ఇన్సులేటర్లు దెబ్బతినడం వలన విద్యుత్ అంతరాయాలు తీవ్రంగా జరగడం దృష్టా నేడు టిజి ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి నేడు ఖమ్మం టౌన్ వన్ సెక్షన్ లో దాన్ వాయిగూడెం, టౌన్ ఫోర్ సెక్షన్ పరిధిలో ప్రకాష్ నగర్ సబ్ స్టేషన్ లను పరిశీలించారు . ఈ సందర్భంగా సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ సరఫరా లో ఎక్కడ అంతరాయాలు లేకుండా యుద్ధప్రాతిపదికన పున్నరుద్ధరణ పనులు చేపట్టాలని ఎక్కడ అంతరాయాలు ఉండకూదని ఆదేశాలు జారీ చేసారు . 1935 స్థంబాలు , 540 ట్రాన్స్ఫార్మర్లు నీట మునిగయ్యాయని అన్నారు . 8 కోట్ల నష్టం వాటిల్లిందని తెలిపారు . విద్యుత్ సామాగ్రి సరిపడా అందుబాటులో ఉందని , 24/7 క్షేత స్థాయిలో విద్యుత్ సిబ్బంది , అధికారులు అందరు అందుబాటులో ఉండి సేవలనందించాలని అన్నారు. టిజి ఎన్పీడీసీఎల్ పరిధిలో వర్షాన్ని, వరదలను సైతం లెక్కచేయకుండా చాలా సాహసోపేతంగా విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులు చేస్తున్నారని సిబ్బందికి , అధికారులకు అందరికి సీఎండీ అభినందనలు తెలిపారు . పునరుద్ధరణ పనులు చేసేటప్పుడు సిబ్బంది తప్పనిసరిగా స్వీయ జాగ్రత్తలు పాటించాలన్నారు. వినియోగదారులు విద్యుత్ పట్ల జాగ్రత్త వహించాలని , విద్యుత్ స్తంభాలు, ఇంట్లో ఉన్న స్విచ్ బోర్డులను తడి చేతులతో ముట్టుకోరాద్దన్నారు . స్వీయ నియంత్రణ ముఖ్యమని ఎట్టి పరిస్థితుల్లో స్వయంగా విద్యుత్ మరమ్మతులు చేప్పట్టరాదని కోరారు .

# విద్యాసంస్థలకు సెలవు

ఖమ్మం, సెప్టెంబర్ 2, ప్రజా జ్యోతి: భారీ వర్షాల నేపథ్యంలో నేడు (మంగళవారం) జిల్లాలోని అన్ని విద్యాసంస్థలకు సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రయివేటు యాజమాన్య విద్యాసంస్థలకు జిల్లాలో నెలకొన్న తుఫాను, భారీ వర్ష పరిస్థితుల దృష్ట్యా (మంగళవారం) సెలవు ప్రకటించినట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నేడు కూసుమంచి, ఖమ్మం రూరల్ మండలాల్లో పొంగులేటి ప్రసాద్ రెడ్డి పర్యటన



ఖమ్మం సెప్టెంబర్ 2 ప్రజా జ్యోతి. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పాలేరు నియోజ కవర్గంలో మంగళవారం పర్యటించను న్నారు. పర్యటనలో భాగంగా ఉదయం తొమ్మిది గంటల నుంచి కూసుమంచి మ ండలంలోని నాయకన్ గూడెం, పాలేరు, మల్లాయిగూడెం, జక్కేపల్లి, గొరిల్లా పాడుతండా, కూసుమంచి, కృష్ణాపురం, నాన్ తండా, నర్సింహుల గూడెం గ్రామాల్లో పర్యటిస్తారు. మధ్యాహ్నం మూడు గంటల నుంచి ఖమ్మం రూరల్ మండలంలోని వికలాంగుల కాలనీ , నాల్గవ తరగతుల ఉద్యోగుల కాలనీ, తీర్థాల, తనగంపాడు, కస్నాతండా, వాల్యతండా తదితర గ్రామాల్లో పర్యటిస్తారు. ఆయా గ్రామాల్లో వరద బాధితులను పరామర్శించి వారిని ఓదారుస్తారు. ఈ మేరకు టూర్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ తుంబూరు దయాకర్ రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. పాలేరు నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని కోరారు.

# ప్రమాదం నుంచి బయటపడ్డాం జాగ్రత్తగా ఉండండి





## సి డి ఎం ఏ డైరెక్టర్ పివి గౌతమ్



ఖమ్మం, సెప్టెంబర్ 2, ప్రజాజ్యోతి: ఖమ్మం మున్నేరు మునక ప్రాంతాలు కాలగొడ్డు బొక్కల గడ్డ వెంకటేశ్వర నగర్ దంసాపురం దంసాపురం కాలనీ పరిశీలించడం జరిగినది. అక్కడ ప్రజలతో మాట్లాడుతూ అందరూ జాగ్రత్తగా ఉండాలని ఛాన్స్ ఉన్నందున ఇల్లు శు భ్రపరచుకునేటప్పుడు చూసుకొని శుభ్రపరచుకోవాలన్నారు. కరెంటు వస్తే డైరెక్ట్ గా మెయిన్ గానీ ముట్టుకోవద్దని అన్నారు అసిస్టెంట్ కమిషనర్ సంపత్ కుమార్ తో మాట్లాడుతూ ఇక్కడ వ్యర్థాలను తొలగి ంచడానికి ఎక్కువ వర్కర్లు ట్రాక్టర్లు జెసిబి లు పెట్టి శుభ్రపరిచేలా చర ్యలు చేపట్టాలని ఏఎంసి ని ఆదేశించడం జరిగినదన్నారు. రిహాబిలిటేషన్ సెంటర్స్ ని సందర్శించి అక్కడ ఉన్న ప్రజలతో మాట్లాడి వారికి సౌ కర్యాలు సరిగా ఉన్నాయా లేవా అని అడిగి తెలుసుకోవడం జరిగింది.

# అండగా నిలిచేందుకే వచ్చా....

-మొదటిపేజీ తరువాయి

రూ.5,438 కోట్ల ఆస్తి నష్టం వాటిలినట్లు అంచనా వేశామని తెలిపారు. ఇది ప్రాథమిక అంచనా మాత్రమేనని, ఇంకా వర్షాలు కురుస్తున్నాయని, ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లోనూ వర్షాలు పడుతున్నాయని సమాచారం అందిందిన్నారు. ప్రస్తుతం అధికార యంత్రాంగమంతా సహాయక చర్యల్లో నిమగ్నమైందని.. కొద్దిగా తెరిపి ఇవ్వగానే పూర్తి స్థాయి నష్టం అంచనాలు వేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు.

### కంటిపై కునుకు లేకుండా...

రెండు రోజుల క్రితం వర్షాలు ప్రారంభమైన దగ్గరి నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ, డిజాస్టర్ రెస్పాన్స్ కమిషనర్, కలెక్టర్లతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నానని, కంటిపై కునుకు లేకుండా పర్యవేక్షణ చేస్తున్నానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం అండగా ఉందనే విశ్వాసం బాధితులకు కల్పించేందుకు స్వయంగా వచ్చానని ముఖ్యమంత్రి అన్నారు. ప్రజలు బాధతో ఉన్నారని ఈ సమయంలో పర్యటనకు వద్దని కొందరు సూచించారని, ప్రజలు బాధలో ఉన్నప్పుడే అండగా ఉండాలని, సంతోషంలో ఉన్నప్పుడు అవసరం లేదని చెప్పి తాను వచ్చానని చెప్పారు.. మున్నేరు వరద బాధితుల ఇళ్లను, వారిని చూసినప్పుడు కలిగిన నష్టాన్ని మాటల్లో చెప్పలేమని, తమకు ఊహ వచ్చిన తర్వాత ఇంత వర్షాన్ని, వరదను చూడలేదని 70-80 ఏళ్ల వృద్ధులు చెప్పారని సీఎం తెలిపారు. వాళ్లకు ప్రభుత్వం ఎంత చేసినా తక్కువేనని, ఇంట్లో టీవీ, ఫ్రిజ్‌తో సహా బియ్యం, పప్పులు, ఉప్పులు మొత్తం కోల్పోయారని, వారికి తక్షణ ఉపశమనం కింద రూ.పది వేల చొప్పున అందజేయాలని అధికారులను ఆదేశించామన్నారు.

### విదేశాల్లో ఎంజాయ్ చేయండి... విమర్శలు మానండి...

తమకు ప్రజల ప్రయోజనాలే ముఖ్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. వర్షాలు ప్రారంభమైన దగ్గరి నుంచి మంత్రులు, అధికారులు తాను ఊహించన దానికన్నా అద్భుతంగా పని చేస్తున్నారని ముఖ్యమంత్రి తెలిపారు. ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అర్ధ రాత్రి దాటినా క్షేత్ర స్థాయిలో ఉన్నారని కితాబునిచ్చారు. మంత్రి ఉత్తమ్ ఢిల్లీ నుంచి హుటాహుటిన వచ్చి సహాయక చర్యల్లో పాల్గొన్నారని తెలిపారు. పొరుగు రాష్ట్రంలో ప్రతిపక్ష నేతలు, తమ పార్టీకి చెందిన షర్మిల వర్ష ప్రభావిత ప్రాంతాల్లో

ప్రజల్లోకి వెళుతున్నారని, ఇంతటి విపత్కర పరిస్థితుల్లో ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ ఫాం హౌస్‌లో విశ్రాంతి తీసుకుంటూ మౌన ముద్రలో ఉన్నారని, కేటీఆర్ స్నేహితులతో కలిసి అమెరికాలో ఎంజాయ్ చేస్తున్నారని విమర్శించారు. కేటీఆర్ అమెరికాలో స్నేహితులతో ఎంజాయ్ చేస్తూ క్షేత్రంలో ఉన్న తమ మంత్రులపై విమర్శలు చేయడం మానుకోవాలని ముఖ్యమంత్రి హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించాలని, ప్రధానమంత్రి మోదీ రాష్ట్రంలో పర్యటించాలని తాను కోరానని, ప్రధాన ప్రతిపక్షం ఎందుకు కేంద్రాన్ని ఆ విషయం కోరదని ముఖ్యమంత్రి ప్రశ్నించారు.

### కల్వకుంట్ల కుటుంబం చిల్లిగవ్వ ఇవ్వదు...

రాష్ట్రంలో వరద కష్టాలకు చలించి మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు కొంత సహాయం ప్రకటించారని, రూ.లక్షల కోట్లు సంపాదించిన కల్వకుంట్ల కుటుంబం మాత్రం చిల్లి గవ్వ సహాయం చేయరని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. రూ.వెయ్యి కోట్లో.. రూ.2 వేల కోట్లో వరద సహాయ కింద ప్రకటించి తమ పాపాలకు ప్రాయాశ్చితం చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు...

### తీరు మార్చుకోకపోతే కష్టం...

వరదలతో అంటురోగాలు ప్రబలే ప్రమాదం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. పంచాయతీరాజ్, మున్సిపల్ అధికారులు శుభ్రత చర్యలు చేపట్టాలని, వైద్యారోగ్య శాఖాధికారులు మందులు అందుబాటులో ఉంచుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. చనిపోయిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం, ఎకరా పంట నష్టానికి రూ.పది వేలు, పాడి పశువులకు రూ.50 వేలు, మేకలు, గొర్రెలు చనిపోతే రూ.5 వేల చొప్పున పరిహారం అందజేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రతి శాఖలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, సమన్వయంతో ముందుకు సాగాలని ముఖ్యమంత్రి





సూచించారు. పని చేయని ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. ప్రజలను ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యతని, తాము ఆ విధులు నిర్వహిస్తున్నామని, అయినప్పటికీ వ్యాపార, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు కూడా ముందుకు వచ్చి బాధితులను ఆదుకోవాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. మీడియా కూడా నిజమైన సమస్యలను వెలికితీసి చూపాలని ముఖ్యమంత్రి కోరారు. కొన్ని పార్టీలకు చెందిన పత్రికలు, టీవీలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని, వాటిని మీడియా అని తాము అనుకోవడం లేదన్నారు. వారు తీరుమార్చుకోవాలని లేకుంటే, శాసనసభ, లోక్‌సభ ఎన్నికల్లో తీర్పులే వారి పార్టీలకు భవిష్యత్‌లో పునరావృతమవుతాయని ముఖ్యమంత్రి హెచ్చరించారు. సమీక్షలోఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ రఘురాంరెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు..